28వ రోజు

ప్రతీ ఒక్కరు ప్రాముఖ్యమే

1 కొరింథీయులకు 12:12-27

కంఠస్థ వాక్యం - 1 కొరింథీయులకు 12:26,27

కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితోకూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడ సంతోషించును. అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు

1. భాగస్వామ్యం - క్రీస్తు శరీరంలో మీకు ఒక స్థానం ఉందని గ్రహించండి

⇒ నేను చెయ్యి కాను గనుక శరీరములోని దానను కానని పాదము చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. **- 1 కొరింథీయులకు 12:15**

⇒ “నేను అంత ముఖ్యమైనవాడిని కాదు”, “నాలో ప్రత్యేకమైన వరం ఏమీ లేదు”, “సంఘానికి నేను అవసరం లేనట్టే” అని నేను ఎప్పుడైనా భావిస్తున్నానా?

⇒ అలాంటి భావన నాకు ఎందుకు వస్తోంది?

⇒ ఇతరులతో పోల్చుకోవడం వలననా? గుర్తింపు రాకపోవడం వలననా? వయస్సు? విద్య? ఆర్థిక స్థితి? సామర్థ్యం? సంఘంలో ప్రత్యేకమైన బాధ్యత లేకపోవడమా?

⇒ ఇతరులకు ఆశీర్వాదంగా ఉండేందుకు దేవుడు నాకు ఇచ్చిన తలాంతులు ఏమి ఉన్నాయి? (వినే హృదయమా? ప్రార్థనా? ప్రోత్సాహమా? ఆతిథ్యమా? ఇవ్వగల స్వభావమా? జ్ఞానమా? ఆచరణాత్మక సహాయమా? బోధనా? సేవా? కనికరమా?)

⇒ **నా ప్రార్థన:**
“ప్రభువా, ఇతరులతో నన్ను పోల్చుకోవడం ఆపడానికి నాకు సహాయం చేయండి. మీ శరీరంలో మీరు నాకు ఇచ్చిన స్థానం ఏమిటో చూపించి, అక్కడ నమ్మకంగా సేవ చేయడం నేర్పించండి.”

2. విలువనివ్వండి - ప్రతి ఒక్కరి ప్రాముఖ్యతను గుర్తించండి

⇒ కన్ను చేతితో నీవు నాకక్కరలేదని చెప్పజాలదు; తల, పాదములతోమీరు నాకక్కరలేదని చెప్పజాలదు. **- 1 కొరింథీయులకు 12:21**

⇒ నేను పట్టించుకోకుండా వదిలేసిన లేదా తక్కువ ప్రాముఖ్యత ఇచ్చిన వ్యక్తి ఎవ్వరైనా ఉన్నారా?

⇒ ప్రతిభావంతులు, చదువుకున్న వారు, ధనవంతులు లేదా అధికారం ఉన్న వారిని ఇతరులకంటే ఎక్కువగా విలువ చేసే స్వభావం నాలో ఉందా?

⇒ నా చుట్టూ నమ్మకంగా సేవ చేస్తున్నా, చాలా అరుదుగా గుర్తింపు పొందే వ్యక్తి ఎవరు?

⇒ ఈ వారం ఆ వ్యక్తిని గౌరవించడానికి లేదా ప్రోత్సహించడానికి నేను ఏమి చేయగలను?

⇒ **నా ప్రార్థన:**

"ప్రభువా, మీ కళ్లతో మనుషులను చూడటం నేర్పించు. నేను పట్టించుకోకుండా వదిలేసిన వారిలోని విలువను చూడగల హృదయాన్ని ఇచ్చి, మీ శరీరంలోని ప్రతి సభ్యుని గౌరవించడం నేర్పించండి."

3. శ్రద్ధ వహించండి – ఒకరి భారాన్ని మరొకరు మోసి, ఒకరి ఆనందంలో మరొకరు భాగస్వాములుకండి

⇒ కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితోకూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడ సంతోషించును. **– 1 కొరింథీయులకు 12:26**

⇒ నా చుట్టూ బాధపడుతున్న, ఒంటరిగా ఉన్న, సంఘానికి దూరమవుతున్న, నిరుత్సాహంగా ఉన్న లేదా బంధాలు కోల్పోతున్న వ్యక్తి ఎవరు?

⇒ వారి భారంలో నేను ఏ భాగాన్ని మోయగలను? (ప్రార్థనా? వినడమా? ఫోన్ చేయడమా? వెళ్లి కలవడమా? ఆచరణాత్మక సహాయమా? ప్రోత్సాహమా? ఆర్థిక సహాయమా? లేక కేవలం పక్కనే ఉండడమా?)

⇒ సహాయం అడగడానికి వెనుకాడుతూ, నేనే ఒంటరిగా మోస్తున్న భారమేమైనా ఉందా?

⇒ **నా ప్రార్థన:**

"ప్రభువా, ఇతరుల అవసరాలను గమనించే సున్నితమైన హృదయాన్ని నాకు ఇవ్వండి. ఏడుస్తున్న వారితో ఏడవడం, ఆనందిస్తున్న వారితో ఆనందించడం నేర్పించండి. అవసరమైనప్పుడు ఇతరుల సహాయాన్ని స్వీకరించే వినయాన్నీ నాకు ఇవ్వండి."

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు

1. **భాగస్వామ్యం – క్రీస్తు శరీరంలో మీకు ఒక స్థానం ఉందని గ్రహించండి**
2. **విలువనివ్వండి – ప్రతి ఒక్కరి ప్రాముఖ్యతను గుర్తించండి**
3. **శ్రద్ధ వహించండి – ఒకరి భారాన్ని మరొకరు మోసి, ఒకరి ఆనందంలో మరొకరు భాగస్వాములు అవ్వండి.**